ఆటో పర్మిట్లకు అవకాశం ఇవ్వాలి..!

టీఏటీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20 (నమస్తేతెలంగాణ): జీహెచ్ఎంసీ పరిధిలో స్క్రాప్ విధానం రద్దు చేసి.. ఆటో పర్మిట్లను పెంచాలని కోరుతూ టీఏటీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య మంగళవారం జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఆర్టీఏ అధికారులు స్క్రాప్ డీలర్లతో కుమ్మక్కై.. ఆటోలను అక్రమంగా విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. స్క్రాప్ పేరుతో ఆటోల దందాలో కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని మారయ్య ఆరోపించారు. తక్షణమే చర్యలు తీసుకుని గ్రేటర్‌లో ఆటో పర్మిట్లను పెంచాలని కోరారు. అయితే, ఉచిత బస్సు స్కీంతో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని, న్యాయం చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లను ఆదుకోకపోతే పర్మిట్లు పెంచినా ప్రయోజనం ఉండదని సూచించారు.

ఓవర్‌స్పీడ్‌తో దూసుకొచ్చి..

నార్సింగిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

మణికొండ, ఫిబ్రవరి 20: నార్సింగిలో మంగళవారం ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చందానగర్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన వంశీ (26), అతడి స్నేహితులు సాయికిరణ్, సీహెచ్. రాము, శ్రీశైలం, మధన్‌కుమార్ మంగళవారం తెల్లవారుజామున అప్పా జంక్షన్ నుంచి గచ్చిబౌలి వైపు కారులో వెళ్తున్నారు. మంచిరేవుల ఫారెస్ట్ ట్రేక్ పార్కు సమీపం వద్దకు రాగానే.. అతివేగంగా వెళ్తున్న వీరి కారు ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగితా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

షాప్ నుంచి రోజుకింత..

మూడేండ్లుగా 5 లక్షలు చోరీ

వనస్థలిపురం, ఫిబ్రవరి 20: పని చేస్తున్న దుకాణంలో చోరీకి పాల్పడిన యువకుడిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హుడా సాయికాలనీకి చెందిన ప్రవీణ్‌రెడ్డికి వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో మొబైల్ షాపు ఉంది. ఈ షాపులో గత నాలుగేండ్లుగా బీఎన్‌రెడ్డినగర్ నివాసి రాజేశ్ (22) పనిచేస్తున్నాడు. యజమానికి రాజేశ్‌పై నమ్మకం కుదరడంతో షాపును అప్పగించాడు. ఇటీవల యజమాని వ్యాపారానికి సంబంధించిన లెక్కలు చూడగా.. నష్టాల్లో కనిపించింది. ఇదిలా ఉండగా.. ఈ నెల 14న యజమాని ప్రవీణ్‌రెడ్డి రూ.25,000లు కౌంటర్‌లో పెట్టాడు. మరుసటి రోజు వచ్చి చూడగా.. కౌంటర్‌లో దాచిన నగదు కనిపించలేదు. సీసీ కెమెరాలు పరిశీలించిన తర్వాత.. కౌంటర్‌లో నుంచి పోయిన నగదు గురించి రాజేశ్‌ను ప్రశ్నించాడు. రాజేశ్ తనకు తెలియదని బుకాయించాడు. యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు అదుపులోకి తీసుకొని రాజేశ్‌ను ప్రశ్నించగా.. నేరం అంగీకరించాడు. గడిచిన మూడేండ్ల కాలంలో దాదాపు రూ. ఐదు లక్షల మేరకు నిందితుడు తస్కరించాడని పోలీసులు తెలిపారు.

గవర్నర్ 'ఎక్స్' ఖాతా ముంబై నుంచే హ్యాక్

బొటిక్ వైఫై రూటర్‌ను హ్యాక్ చేసిన దుండగులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): గవర్నర్ తమిళి సై 'ఎక్స్' ఖాతాను ముంబైలోని ఒక బొటిక్ వైఫై నెట్ వర్క్ నుంచి దుండగులు హ్యాక్ చేసినట్లు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఈ బొటిక్‌లోని రూటర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాకింగ్ పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గత నెలలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్‌ను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేశారు. సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, ఏసీపీ చాంద్‌పాషా నేతృత్వంలోని బృందం దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఖాతా ఎక్కడి నుంచి హ్యాక్ అయ్యిందో గుర్తించి.. ఆయా ఐపీ అడ్రస్‌లు తీశారు. ముంబైలోని మహిమ్ ప్రాంతంలోని ఒక బొటిక్ వైఫై రూటర్‌ను జనవరి 13, 14 తేదీల్లో ఉపయోగించినట్లు గుర్తించారు. ఆ రెండు రోజులు శని, ఆదివారాలు కావడంతో పాటు సంక్రాంతి సెలవులు కూడా అప్పుడే వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ దుకాణం తెరవలేదని దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. దీంతో ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను కూడా పరిశీలించడంతో అక్కడికి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చిపోయిన ఆనవాళ్లు కనిపించలేదు. దీంతో ఆ బొటిక్ దుకాణం వైఫై రూటర్‌ను హ్యాక్ చేసి, ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ఉదయం 7 నుంచి రాత్రి 11వరకు భారీ వాహనాలకు నో ఎంట్రీ

ఆంక్షలు విధించిన సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు నగరంలోకి భారీ వాహనాలు రాకుండా ఆంక్షలు విధిస్తూ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు మంగళవారం నుంచే అమలులోకి వస్తాయని వెల్లడించారు. నేషనల్ పర్మిట్ లారీలు, అంతర్రాష్ట్రంగా తిరిగే లోకల్ లారీలు, మీడియం గూడ్స్ వెహికల్స్, ప్రైవేట్ బస్సులు, నిర్మాణ రంగంలో ఉపయోగిస్తున్న వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహహనాలపై ఈ ఆంక్షలు విధిస్తూ..నిర్ణీత సమయాల్లోనే నగరంలోకి ప్రవేశించాలని సూచించారు.

ఆంక్షలు ఇలా..!

- వాణిజ్య పరంగా ఉపయోగించి భారీ లారీలు ఇంటర్ డిస్ట్రిక్ట్, నేషనల్ పర్మిట్ ఉన్న లారీలు, ట్రక్స్, టస్కర్స్, ట్రయిలర్స్ ఎన్3, టీ4 (10 టన్నుల కంటే ఎక్కువ) వాహనాలు 24/7 నగరంలోకి ప్రవేశించడానికి సిటీలోని 94 రూట్లలో వీలులేదు.
- లోకల్ లారీలు, నిర్మాణ రంగానికి సంబంధించిన లారీలు, ట్రక్స్, టస్కర్స్, ట్రయిలర్స్, ఆర్ఎంసీ, ఎర్త్ మూవింగ్ ఎన్3, టీ4 (10 టన్నుల కంటే ఎక్కువ) వాహనాలకు ఉదయం 7 నుంచి రాత్రి 11 గంటల వరకు అనుమతి లేదు. రాత్రి 11 నుంచి ఉదయం 7 గంటల మధ్యనే నగరంలో తిరిగేందుకు నిర్ధేశించిన 64 రూట్లలోనే అనుమతి ఉంటుంది.
- మీడియం గూడ్స్ డీసీఎం, ఐచర్, స్వరాజ్ మజ్దా తదితర వాహనాలు ఎన్2, టీ3 వాహనాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్ధేశించిన 66 రూట్లలో నగరంలోకి అనుమతి ఉండదు.
- ప్రైవేట్ బస్సులకు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎం3 టైప్ వాహనాలకు నగర వ్యాప్తంగా అనుమతి లేదు. ఈ నిబంధనలు ఆర్టీసీ, ప్రభుత్వ ఏజెన్సీలకు సంబంధించిన వాహనాలకు వర్తించవు.
- నెమ్మదిగా వెళ్లే తోపుడు బండ్లు, ఎడ్ల బండ్లు, సైకిల్ రిక్షా, పవర్ టిల్లర్స్, ట్రాక్టర్స్ తదితర వాహనాలకు నిర్ధేశించిన 61 రూట్లలో అనుమతి లేదు.
- కన్‌స్ట్రక్షన్ అండ్ డెమోలిషన్ సామగ్రిని తరలించే రెండు టన్నుల నుంచి 6 టన్నుల వరకు ఉండే వాహనాలను ఉదయం 9 నుంచి ఉదయం 11.30 గంటల వరకు(రెండున్నర గంటలు), సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు అనుమతి లేదు. అదే 10 టన్నుల కంటే ఎక్కువగా ఉండే వాహనాలు ఉదయం 7 నుంచి రాత్రి 11 గంటల వరకు నగరంలోకి అనుమతించరు.

పోలీసులను తిట్టినందుకు..

అడ్డగుట్ట, ఫిబ్రవరి 20 : మద్యం మత్తులో ఓ మహిళతో అకారణంగా గొడవ పడటమే కాకుండా.. పోలీసులను అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మెట్టుగూడ హమాలీబస్తీకి చెందిన ఉప్పరి రఘు(34) ప్రైవేట్ ఉద్యోగి. అదే ప్రాంత నివాసి అయిన ఓ మహిళతో మద్యం మత్తులో గొడవ పడ్డాడు. దీంతో ఆమె డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. వెంటనే చిలకలగూడ కానిస్టేబుల్ సుధీర్, ఇతర సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఆమె నుంచి వివరాలు సేకరించారు. ఆ తర్వాత రఘును పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్తుండగా.. మద్యం మత్తులో ఉన్న అతడు పోలీసులను అసభ్యపదజాలంతో దూషించాడు. అంతేకాకుండా.. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి చేయడంతో కాలు, చేతికి గాయాలయ్యాయి. వెంటనే చిలకలగూడ పోలీసులు రఘును అదుపులోకి తీసుకొని, అతడిపై కేసు నమోదు చేశారు. మంగళవారం అతడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

BUSINESS OFFER

★Wanted Distributors, Partners & Associates for Hyd., India's most trusted 153 Year Old Company looking for Expansion across Hyd. for NRI, VRs, Retired, HW, NBFC, Banking, MLM. Ph: 7989807514 / 8143650396. NT-319837

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

★05/05/24 - అయోధ్య కాశీ, నేపాల్, ముక్తినాథ్, రో॥ 15, యా॥ 24, రూ. 36,600/- & ★24/05/24 - చార్‌ధామ్, ఆగ్రా, ఢిల్లీ, యమునోత్రి, గంగోత్రి, కేదార్, బద్రినాథ్, రో॥ 14, యా॥ 16, రూ. 36,000/- A/C రై+బ+భో+చ. Ph: 9397617094. NT-520

దర్శనం టూర్స్ & ట్రావెల్స్

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05- చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి సర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★GOLDEN CHANCE: 1 Acer 25 Lakhs 10 Acers Land. Village-0.5 Km. RRR-10 Km. ORR-60 Km. Money Urgent, Call: Tejashwini-9032403803, 9703534294. NT-311564

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

FLAT FOR SALE

★నాచారం మాణిక్ చంద్ రోడ్‌లో 2BHK, 3BHK Flats అమ్మకమునకు కలవు. Ready to Occupy. Per Sq.Feet: 5,100/-. (Mobi): 8142750036, 9440792796. NT-311574

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★టీఎస్ఆర్‌టీసి, దిల్‌సుఖ్‌నగర్ డిపోలో బుకింగ్ & డెలివరీ సెక్షన్ పురుషులు & స్త్రీలు ఇంటర్మీడియట్ పాస్ అయి ఉండవలెను. ఉదయం 10 నుంచి రాత్రి 7.00 వరకు. 13 వేలు జీతం. 9390192904. NT-319742

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

MALIK SUZUKI HIRING

Service Advisors - 2
Tele Callers - 3
Sales Executives - 3
Technicians - 4
Drivers 4 Wheeler - 1

MALIK SUZUKI
Tolichowki, Masabtank, Hyd. Ph: 8008910000, 8008920000, 8790563355.

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

సెక్యూరిటీ గార్డులు

★BHEL, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "సెక్యూరిటీ గార్డులు" కావలెను. పరిసర ప్రాంతాల వారికి అధిక ప్రాధాన్యత. మంచి జీతం ఇవ్వబడును. స్వామి: 9392143108 / 9652520827. NT-311582

CHANGE OF NAME

★"I, THARINI YELCHURU VENKATA wish to inform that the correct Name of My Father with Surname included is NARENDRA KUMAR YELCHURU VENKATA and correct Name of My Mother with Surname included is KIRANMAI YELCHURU as mentioned in the affidavit Dated 19/02/2024". NT-09316

★I, MAHJABEEN, R/o. 19-5-29/36/1/B/1, Kishan Bagh, Hyderabad. Changed My Name as MAHJABEEN BEGUM. NT-313896

★I, NANDAYALA MEENA REDDY, D/o. N Surender Reddy, R/o. H.No. 2-37, Shantinagar, Rd. No. 5, Kalvancha, PO: Vanasthalipuram, Dist: K.V. Rangareddy, Telangana-500 070. Changed My Name as MALLU MEENA, W/o. Mallu Ramesh Reddy. NT-319743

★I, ANNAM SRINIVAS REDDY, S/o. Annam Venkat Reddy, R/o. H.No. 16-11-16/N/60, West Prashanth Nagar, Malakpet, Hyd.-500 036, T.S., India. Changed My Name from ANNEM SREENIVASA REDDY to ANNAM SRINIVAS REDDY for all purposes. NT-319743

★I, SHAILESH GUPTA, S/o. Om Prakash Gupta, R/o. H.No. 3-4-379 to 399, Flat No. 108, S.V. Basanth Apartments, Kachiguda, Hyderabad, T.S. In My Educational Record My Name mentioned as SAILESH GUPTA (S.S.C. Certificate). Both SHAILESH GUPTA and SAILESH GUPTA belongs to me and one only. NT-311777

LOST

★I, MATURI KISHAN RAO, S/o. Late M.Narsimha Rao, R/o. #3-1-201/1, Plot No. 43, Seethanilayam, Mythrinagar, Near Global Hospital, L.B. Nagar, Hyderabad-74. I Lost My S.S.C. Certificate bearing No. B162862-PC/21/0302856/5, while travelling on My Two-wheeler from My house to High Court on 16-02-2024. If anybody found, pls. Cont: 9848813373. NT-311777

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
సికింద్రాబాద్, పికెట్ : 9182777202 | అబిడ్స్, పిపిఎస్‌పల్లి : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L. : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

డిజైన్లు బాగున్నాయంటూ..

రూ.84 లక్షల విలువైన ఆభరణాలతో ఉడాయింపు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20: మీ సంస్థ తయారు చేసిన ఆభరణాల డిజైన్లు బాగున్నాయంటూ.. పరిచయం చేసుకుని వజ్రాభరణాల సంస్థను మోసం చేసిన వ్యక్తులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 36లోని టిబారు మల్ రామ్ నివాస్ జెమ్స్ అండ్ పెరల్స్ సంస్థ నిర్వాహకులు గత ఏడాది డిసెంబర్‌లో రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆభరణాల ప్రదర్శనలో స్టాల్ ఏర్పాటు చేశారు. అక్కడ బెంగళూరుకు చెందిన దిలీప్ తాకర్షీ అంగన్, ధనుంజయ్ అనే వ్యక్తులు స్టాల్ వద్దకు వచ్చి.. తాము బెంగళూరులో మహాలక్ష్మి జూవెల్స్ సంస్థ నడిపిస్తున్నామని పరిచయం చేసుకున్నారు. ప్రదర్శనలో భాగంగా పెట్టిన ఆభరణాల డిజైన్లు వినూత్నంగా ఉన్నాయని, తమ సంస్థకు కూడా కొన్ని ఆభరణాలు తయారు చేసి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు గత ఏడాది డిసెంబర్‌లో వారిద్దరూ జూబ్లీహిల్స్‌లోని తిబారు మల్ సంస్థకు వచ్చి.. తమకు నచ్చిన 15 ఆభరణాలు సెలెక్ట్ చేసుకున్నారు. ప్రతి నెలా తాము ఆభరణాలు కొనుగోలు చేస్తామని, ఈ మేరకు సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని.. రూ.5 లక్షలు సెక్యురిటీ డిపాజిట్‌గా చెల్లించారు. మూడు రోజుల తర్వాత వారు సెలెక్ట్ చేసుకున్న ఆభరణాలను కొరియర్ ద్వారా పంపించిన టిబారు మల్ సంస్థ నిర్వాహకులు .. రూ.84 లక్షల మేర బిల్లును చెల్లించాలని కోరారు. వారం రోజుల్లో డబ్బులు పంపిస్తామని చెప్పిన దిలీప్, ధనుంజయ్ ఏదో ఒకసాకు చెబుతూ.. కాలయాపన చేస్తున్నారు. దీంతో ఇటీవల సంస్థ నిర్వాహకుడు వేదాంశ్ గుప్తా బెంగళూరుకు వెళ్లి చూడగా.. మహాలక్ష్మి జువెల్స్‌ను గత నెల 20న ఖాళీ చేసి, ముంబై వెళ్లిపోయారని తేలింది. దీంతో తమను మోసం చేసిన దిలీప్. ధనుంజయ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు వేదాంశ్ గుప్తా మంగళవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. చీటింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నన్నే పట్టుకుంటవా?

వెంగళరావునగర్, ఫిబ్రవరి 20 : మద్యం మత్తులో ఓ మందుబాబు వీరంగం సృష్టించాడు. సోమవారం అర్ధరాత్రి ఆ మందుబాబు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో క్రేన్ డ్రైవర్‌గా పనిచేసే హోంగార్డును దూషిస్తూ.. దాడి చేసి, విధులకు ఆటంకం కలిగించాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం రాత్రి ఎస్ఆర్‌నగర్ ఐసీఐసీఐ బ్యాంకు మలుపు సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం మత్తులో బైకు నడుపుతూ.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ప్రవీణ్ యాదవ్ అక్కడ విధుల్లో ఉన్న హోంగార్డు కె.కుమార్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడికి పాల్పడ్డాడు. అక్కడున్న మిగతా పోలీసులు తేరుకుని ప్రవీణ్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకుని మధురానగర్ పోలీసులకు అప్పగించారు. బాధిత హోంగార్డు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

లైంగికదాడి కేసులో..

తండ్రికి 25ఏండ్ల జైలు

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన లైంగికదాడి కేసులో సొంత తండ్రి రమావత్ రమేశ్ (30)కు 25 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి టి.అనిత మంగళవారం తీర్పు వెల్లడించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అల్లూరి రాంరెడ్డి కథనం ప్రకారం.. నిందితుడు మొదటి భార్యతో విడాకులు తీసుకున్న అనంతరం రెండోపెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య కూతురు, రెండో భార్య సంతానమైన ముగ్గురి పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఓ రోజు రాత్రి సమయంలో అరుపులు వినపడంతో రెండో భార్య మేల్కొన్నది. తనపై తండ్రి లైంగికదాడికి పాల్పడినట్టు సవతి తల్లికి బాధితురాలు తెలిపింది. గతంలో కూడా తనపై లైంగికదాడికి పాల్పడ్డాడంటూ, ఈ విషయాన్ని గోప్యంగా ఉంచాలంటూ బెదిరించినట్టు బాలిక చెప్పింది. స్థానికుల సహకారంతో బాధిత బాలికను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి.. ఫిర్యాదు చేశారు. 2022లో రెండో భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారి కె.రవికుమార్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు.. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన కోర్టు.. నేరం రుజువు కావడంతో శిక్షను ఖారారు చేసి, రూ.7 లక్షలు బాధితురాలికి నష్టపరిహారంగా చెల్లించాలని తీర్పులో పేర్కొంది. ఈ కేసు విచారణకు అధికారులు టి.కల్పన, బి.లక్ష్మీనారాయణరెడ్డి, పి.నరేశ్‌రెడ్డి సహకరించారు.

టీ స్టాల్‌లో మద్యం..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20: టీ స్టాల్‌లో మద్యం విక్రయిస్తున్న మహిళతో పాటు వైన్‌షాపు నిర్వాహకులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడలోని ఎస్‌వీ వైన్స్ సమీపంలో ఉన్న టీ స్టాల్ నిర్వాహకురాలు రంగు ఉత్తర మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పెట్రోలింగ్ పోలీసులు.. మంగళవారం తెల్లవారుజామున తనిఖీ చేశారు. భారీ ఎత్తున మద్యం సీసాలు లభించాయి. ఎస్‌వీ వైన్స్ నిర్వాహకుల సహకారంతో టీ స్టాల్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు అంగీకరించిన ఉత్తర వద్ద నుంచి 64 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలు ఉత్తరతో పాటు ఎస్‌వీ వైన్స్ నిర్వాహకులపై ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పుచ్చకాయల వాహనం బోల్తా..

కందుకూరు. ఫిబ్రవరి 20: పుచ్చకాయల వాహనం పల్టీ కొట్టింది. వాహనంలో ఉన్న పుచ్చకాయలు రోడ్డు పాలయ్యాయి. బాటసారులు కొన్ని తీసుకెళ్లారు. ఈ ఘటన హైదర